ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం । 29 । మే । 2026

## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు



ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.

**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, మే 29:** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఎల్?నినో ప్రభావంతో : ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా


సెకండ్ ఫేస్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్.. ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా.. 2



స్వచ్ఛంద సెక్స్ వర్కర్‌గా మారడం నేరం కాదు.. సుప్రీంకోర్టు సెన్సేషనల్ కామెంట్స్ 2


మా పూర్వీకులు హిందువులే... ఎట్టకేలకు నిజం ఒప్పుకున్న పాకిస్తాన్ రక్షణ మంత్రి. 2


సౌదీలో మరణశిక్ష.. రూ.34 కోట్ల క్షమాధనం చెల్లించి భారత్ తిరిగొచ్చిన కేరళ వ్యక్తి 3

# బియ్యం కొంటామమ్మ...
# సన్న బియ్యం కొంటాం..!

- ఇండ్ల పొంటి తిరుగుతూ తక్కువ ధరకే బియ్యం కొంటున్న పోరగాళ్లు
- ప్రభుత్వ సన్న బువ్వ.. దళారుల పాలు !
- ఒకేసారి మూడు నెలల కోటా ఇయ్యంగనే జోరుగా అక్రమ దందా
- అంబర్‌పేటలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా
- 'బియ్యం అమ్మితే కార్డులు కట్ చేస్తాం' అంటూ అధికారుల వార్నింగ్..!




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 29:** గరీబోళ్లు కూడా సన్న బియ్యం అన్నం తినాలని కాంగ్రెస్ సర్కార్ పైసలు ఖర్చు పెట్టి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తుంటే.. ఇక్కడ సీన్ రివర్స్ అయితంది. ఆ బియ్యాన్ని వండుకొని తినాల్సింది పోయి, కొంతమంది లబ్ధిదారులు గుట్టుచప్పుడు కాకుండా దళారులకు అమ్మేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు పౌరసరఫరాల అధికారులు మనిషికి నెలకు ఆరు కిలోల చొప్పున, మూడు నెలలకు కలిపి ఒకేసారి 18 కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో కొన్ని కుటుంబాల్లో ఒక్కసారిగా భారీ మొత్తంలో బియ్యం ఇండ్లల్ల నిల్వ ఉండడంతో, లబ్ధిదారులు వాటిని పైసల కోసం ఆశపడి దళారుల చేతిలో పెడుతున్నారు. మొదట్లో కొద్దిగ తగ్గినట్టే తగ్గిన ఈ అక్రమ దందా.. గత కొన్ని నెలలుగా మళ్లీ జోరందుకున్నది.

**అంబర్‌పేటల రేషన్ మాఫియా హల్‌చల్!**

ముఖ్యంగా సర్కిల్ 6 పరిధిలోని అంబర్‌పేట, బాగ్ అంబర్‌పేట, గోల్నాక, కాచిగూడ డివిజన్లలో ఈ రేషన్ బియ్యం దందా విచ్చలవిడిగా నడుస్తోంది. సన్న బియ్యం పంపిణీతోటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిందని సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ అంతా 'రిలాక్స్ మోడ్'లోకి పోవడంతోటే.. ఇదే సందు అనుకొని రేషన్ మాఫియా మళ్లీ రెచ్చిపోతోంది. దళారులు ఇండ్ల పొంటి తిరుగుతూ లబ్ధిదారుల దగ్గరికెళ్లి తక్కువ ధరకే ఈ సన్న బియ్యాన్ని గుంజేస్తున్నారు. ఆ తర్వాత వాటిని ఎక్కువ ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**తనిఖీలు గట్టిగ పెడితేనే బ్రేక్..!**

ఈ దందాకు పూర్తి బ్రేక్ పడాలంటే కేవలం హెచ్చరికలు సరిపోవని, క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పౌరసరఫరాల శాఖ, పోలీస్ యంత్రాంగం కలిసి గట్టిగా నిఘా పెడితేనే ఈ సన్న బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్రమ దందాను అణచివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### "కార్డులు రద్దు చేస్తాం.. జైలుకు పంపుతాం!"..

**- దీప్తి.. ఏఎస్ వో, సర్కిల్ 6**



ఈ వ్యవహారంపై సర్కిల్ పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారి దీప్తి తీవ్రంగా స్పందించారు. ఆమె 'ఇయ్యాల్టి న్యూస్ తో మాట్లాడుతూ.."ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి క్వాలిటీ సన్న బియ్యం ఇస్తుంటే.. కొందరు లబ్ధిదారులు అమ్ముకోవడం చాలా పెద్ద తప్పు. ఇలాంటి అక్రమ విక్రయాలు మా దృష్టికి వచ్చాయి. ఎవరైనా రేషన్ సన్న బియ్యాన్ని అమ్ముకున్నట్టు తేలితే.. వాళ్ల రేషన్ కార్డులను శాశ్వతంగా రద్దు చేస్తాం. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అంబర్‌పేటతో పాటు అన్ని ఏరియాల్లో ప్రత్యేక నిఘా పెంచుతాం.. టాస్క్‌ఫోర్స్ బృందాలతో ముమ్మర తనిఖీలు చేపడుతాం. బియ్యం కొనే దళారులపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి జైలుకు పంపుతాం."



## గ్రేడింగ్‌లో నంబర్ వన్‌గా
## మన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి సారు..

**అంబర్‌పేట ముద్దుబిడ్డను సన్మానించిన బీజేపీ నేతలు**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మంత్రివర్గంలో పనిచేసే కేంద్ర మంత్రుల పనితీరుపై నిర్వహించిన గ్రేడింగ్‌లో నంబర్ వన్ స్థానం కైవసం చేసుకొని దేశంలోనే అత్యుత్తమ మంత్రిగా మన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి రికార్డు సృష్టించారు.. తెలంగాణ ముద్దుబిడ్డ, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి ఈ అసాధారణమైన విజయంతో తెలంగాణ ఖ్యాతిని ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పారు.సాధారణ స్థాయి కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ఎదిగిన జి. కిషన్ రెడ్డి తనకు అప్పగించిన ప్రతి బాధ్యతలోనూ తనదైన ముద్ర వేశారు. గతంలో హోంశాఖ సహాయ మంత్రిగా, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రిగా అద్భుతమైన సేవలందించిన ఆయన.. ప్రస్తుతం కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా దేశ ఇంధన భద్రత, ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా.. కేంద్ర మంత్రుల గ్రేడింగ్ లో నంబర్ వన్ గా నిలిచిన జి.కిషన్ రెడ్డి ని ఇయ్యాల నగర బీజేపీ రాష్ట్ర పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు తదితరులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని మోదీ క్యాబినెట్‌లో నంబర్-1 గ్రేడింగ్ సాధించడం కిషన్ రెడ్డి సారు నిబద్ధతకు, అవినీతి రహిత పాలనకు, కష్టపడే తత్వానికి నిదర్శనమని అన్నారు. ఇది కేవలం అంబర్ పేటకో, సికింద్రాబాద్ కో, తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, యావత్ తెలుగు ప్రజలందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు ఎక్కాల నందు, ఎక్కాల కన్నా , కెంచె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాల మీటింగ్ ... సీఎం రేవంత్ హాజరు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** గాంధీభవన్ లో పీఏసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమైంది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా నూతన డీసీసీల ఎంపికపై సమాలోచనలు నిర్వహించామని పార్టీ సంస్థాగత నిర్మాణం, SIR ప్రక్రియ, బూత్ స్థాయి బలోపేతంపై విస్తృతంగా చర్చినట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సెక్యులర్ ఓటు బ్యాంకును బలహీనపరచే కుట్రలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. వెస్ట్ బెంగాల్‌లో జరిగిన పరిణామాలు




SIR ప్రక్రియ ఎంత కీలకమో చూపిస్తున్నాయని బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు మహేశ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపినట్లు స్పష్టం చేశారు.



## ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ ప్రభుత్వం..

**రూ.2 వేల కోట్లు విడుదల**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నిరూపించుకుంది. ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిల చెల్లింపునకు రూ. 2 వేల కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయిలను కేవలం 100 రోజుల్లో రూ. 6,000 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇటీవల స్పష్టమైన హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ?ఈ హామీని నెరవేర్చే దిశగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు తొలి విడతగా రూ. 2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నాలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి


**- మాజీ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 29:** అంబర్ పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ప్రాంతంలో మాజీ కార్పొరేటర్ గౌడ్‌కుమార్ స్థానిక నాలాలను పరిశీలించారు. డ్రైనేజీ, నాలాలపై ప్యాచ్ పిట్, మ్యాన్‌హోల్ కవర్లు లేకపోవడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగం మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నాలాలపై కవర్లు ఏర్పాటు చేసేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోల్డ్ శ్రీను, హనుమంత్ చారి, సంతోష్ చారి, బాలరాజ్, సునీత, చంద్రకళ, భోజమ్మ, యాదమ్మ, ప్రవళిక, పూజ, మోయాస్, యాదగిరి, మన్యం ఉన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. | అధికార పార్టీ ఎమ్మెల్యేకు నోటీసులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 29:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేశారు. జూన్ 1వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పలువురు ఎమ్మెల్యే అభ్యర్థుల, ప్రజాప్రతినిధుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ అంశంపై మొదటగా డీజీపీకి ఫిర్యాదు చేసిన వారిలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముందున్నారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. తదనంతరం మరికొందరు ఎమ్మెల్యేలు,



ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా కేసు వేగం పుంజుకుంది. ప్రస్తుతం విచారణ వేగవంతం కాగా, జూన్ 1న యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారుల ముందు హాజరై తన వాంగ్మూలాన్ని ఇవ్వనున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కాచిగూడ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం...

**47 మందికి శిక్ష.. ఐదుగురికి జైలు శిక్ష**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 29:** రోడ్డు భద్రతను కాపాడటమే లక్ష్యంగా కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు.

ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో




పట్టుబడిన 47 మంది వాహనదారులను ఇయాల నాంపల్లి వీఐఐఐ జేఎంఎఫ్ సి కోర్టు ముందు కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు హాజరు పరిచారు.

కేసులను విచారించిన న్యాయస్థానం నిందితులకు భారీ జరిమానాతో పాటు జైలు శిక్షను కూడా ఖరారు చేసింది. చంచల్‌గూడ జైలుకు ఐదుగురిని తరలించగా మొత్తం 47 కేసులను కోర్టు పరిష్కరించింది. అందులో 42 మందికి ఒక్కరోజే 2 లక్షల 22 వేల 700 రూపాయలు జరిమానా విధించింది. అలాగే పదే పదే తప్పు చేస్తూ రెండవ సారి 3వ సారి పట్టుబడిన ఐదుగురు వాహనదారులకు జరిమానాతో పాటు 9 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో పోలీసులు వీరిని వెంటనే హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

### మద్యం సేవించి వాహనం నడిపితే ఎంతటి వారైనా సరే... కఠినంగా వ్యవహరిస్తాం..

**- వీర కౌషిక్, కాచిగూడ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్**



తాగి వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలకే కాదు.. రోడ్డుపై వెళ్లే అమాయక ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కేవలం జరిమానాలతో సరిపోదు.. జైలు శిక్షలు పడతాయి, మీ ఉద్యోగాలకు, పాస్‌పోర్టులకు,మీ భవిష్యత్తుకు ఇబ్బందులు వస్తాయి. ప్రత్యేక డ్రైవ్‌లు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం కొనసాగుతాయి. కాబట్టి వాహన దారులు బాధ్యతగా వ్యవహరించండి.. పోలీసులకు సహకరించండి. ప్రాణాల విలువను గుర్తించండి, సురక్షితంగా ఇళ్లకు చేరుకోండి..

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
శుక్రవారం । 29 । మే । 2026
02

# చివరి గంటలో అమ్మకాల సునామీ..

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు!

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలతో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనైన సూచీలు, ట్రేడింగ్ చివరి గంటలో అమ్మకాల సునామీతో కుప్పకూలాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం కుదరవచ్చన్న వార్తల నేపథ్యంలో నెలకొన్న అనిశ్చితి, ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రుతుపవనాలపై వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు కూడా అమ్మకాలకు ఆజ్యం పోశాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,092.06 పాయింట్లు నష్టపోయి 74,775.74 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 359.40 పాయింట్లు పతనమై 23,547.75 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో ఒక దశలో నిఫ్టీ 24,002 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకినా, చివరికి 23,484 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. సెన్సెక్స్ కూడా 76,220 గరిష్ఠాన్ని చూసి, ఆ తర్వాత 74,589 స్థాయికి జారుకుంది.



# హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు.. 'ఈగిల్ టీమ్' పేరిట విధులు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు.

# ప్రతి ఓటును కాపాడుకోవాలి..టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మిగిలిపోయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియను ఈసీ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియ సమయంలో అనుసరించాల్సిన తీరుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ నేతలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

గాంధీ భవన్ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మాస్టర్ ట్రైనీలకు ఏఐసీసీ శిక్షణ విభాగానికి సంబంధించిన సౌరభ్, అనూష, నిశాంత్ శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనీలు రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో బీఎల్ఏలకు శిక్షణ ఇస్తారు.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని



మరింత బలోపేతం చేసేందుకు సంఘటన్ సృజన్ అభియాన్ ప్రక్రియను పకడ్బందీగా చేశామని వెల్లడించారు. జిల్లా కమిటీలు, మండల కమిటీలు దాదాపు పూర్తి చేశామని చెప్పారు. పశ్చిమబెంగాల్ లో 93 లక్షల ఓట్లను తొలగించారని.. బీజేపీ చేసిన కుట్రలతో అక్కడ ప్రభుత్వమే మారిపోయిందని మండిపడ్డారు.



# ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ.. జైలుకు తరలింపు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి కుమారు బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ కేసు ప్రత్యేక విచారణాధికారి, కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో పోలీసులు భగీరథ్ ను విచారించారు. సీన్ రీకన్స్ట్రక్షన్ చేసేందుకు మొయినాబాద్ ఫామ్ హౌస్ కు కూడా ఆయనను తీసుకెళ్లారు. డిసెంబర్ 31న బాధితురాలిని భగీరథ్ తన స్నేహితులతో కలిసి ఫామ్ హౌస్ కి తీసుకెళ్లి అఘాయిత్యం చేసినట్టు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అయితే పోలీసు విచారణలో పలు ప్రశ్నలకు భగీరథ్ సమాధానాలు చెప్పకుండా మౌనంగా ఉన్నట్టు సమాచారం.


# సెకండ్ ఫేస్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్..

## ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 29:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రోజున ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం కొఠారి గ్రామంలో రెండో విడత ఇళ్లను మంజూరు చేయనున్నారు. సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చాలామంది పేదలు రెండో విడత ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుండటంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు.

### జూన్ 1న ముహూర్తం ఫిక్స్

తొలి విడతలో మొత్తం 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిల్లో ఇప్పటికే లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా.. వీరికి రూ.6,500 కోట్లు చెల్లించారు. తొలి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తొలి విడతలో పూర్తయిన లక్ష ఇళ్లకు జూన్ 1,2వ తేదీల్లో గృహప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక తొలి విడతలో మంజూరు చేసిన వాటిల్లో మరో 2 లక్షల ఇళ్ల నిర్మాణం కూడా తుది దశకు చేరుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జూన్ 1వ తేదీన కొఠారి గ్రామంలో 28 మంది కొలాం ఆదివాసీలు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్లకు రేవంత్ గృహప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు




పాల్గొననున్నారు.

### ప్రతీ ఒక్కరికీ రూ.5 లక్షలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. విడతల వారీగా వీటిని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యే కొద్దీ దశలవారీగా వీటిని అందిస్తోంది. అయితే 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరమే నిజమైన లబ్దిదారులకు ఇళ్లను కేటాయిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లను మంజూరు చేస్తున్నారు. ఇక జీపీఎస్, ఏఐ టెక్నాలజీతో ఉపయోగించుకుంటూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులపై 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు.



# కొడుకుకు కీలక మంత్రిత్వ శాఖలు..

## డిమాండ్ల లిస్టును రాహుల్ గాంధీకి ఇచ్చిన సిద్ధరామయ్య

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** రాష్ట్రానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు అధిష్ఠానానికి థ్యాంక్స్ చెప్పిన సిద్ధరామయ్య కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన మరుసటిరోజే, సిద్ధరామయ్య శుక్రవారం ఉదయం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. డీకే శివకుమార్ నేతృత్వంలో ఏర్పడబోయే మంత్రివర్గంలో తన కుమారుడికి కీలక మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరడంతో పాటు తన డిమాండ్ల జాబితాను పార్టీ అధిష్ఠానానికి సమర్పించారు.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం సిద్ధరామయ్య గురువారం రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈరోజు ఉదయం తన కుమారుడు యతీంద్రతో కలిసి ఖర్గే, రాహుల్ గాంధీలను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను కర్ణాటక రాజకీయాల్లోనే ఉంటానని పార్టీ పెద్దలకు చెప్పారు. అనంతరం ఆయన తన డిమాండ్ల జాబితాను వారికి ఇచ్చారు. సిద్ధరామయ్య రాజ్యసభ, ఎమ్మెల్సీ నియామకాల కోసం కొన్ని పేర్లను అధిష్ఠానానికి సమర్పించినట్లు తెలుస్తోంది.

అలాగే మంత్రివర్గంలో కేటాయించే పదవులపై కూడా తన ప్రాధాన్యతలను ఆయన జాబితాలో పొందుపరిచారు. వైద్య, విద్య, వెనుకబడిన తరగతుల శాఖలు లేదా ఇటీవలి వరకు శివకుమార్ నిర్వహించిన పరిశ్రమలు లేదా జలవనరుల శాఖ వంటికీలక పోర్ట్‌ఫోలియోలను తన కుమారుడికి కేటాయించాలని కోరినట్లు తెలుస్తోంది.



# మహానాడులో టీడీపీకి విరాళాల వెల్లువ...

## రెండు రోజుల్లో మొత్తం ఎంత వచ్చాయంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:**

టీడీపీ మహానాడుకు విరాళాలు వెల్లువెత్తాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలో పార్టీకి నేతలు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీగా ఆర్థిక చేయూతను అందించారు. మొత్తం రూ.25.61 కోట్ల విరాళాలు అందినట్లు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరి పేరును వేదికపై నుంచి చదివి, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మహానాడులో భాగంగా తొలిరోజు రూ.12.44 కోట్లు, రెండో రోజు రూ.13.17 కోట్ల చొప్పున విరాళాలు అందాయని చంద్రబాబు వివరించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కలిసి అత్యధికంగా రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. పార్టీ కోసం వివిధ రూపాల్లో సేవలందిస్తున్నారని, కొందరు సోషల్ మీడియాలో, మరికొందరు క్షేత్రస్థాయిలో పనిచేస్తుంటే, ఇంకొందరు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాం నుంచే మహానాడులో విరాళాలు స్వీకరించే సంప్రదాయం ఉందని, గతంలో హుండీ ఏర్పాటు చేసేవారని సీఎం గుర్తుచేశారు.


రెండో రోజు అందిన ప్రధాన విరాళాల్లో ఎస్ఆర్సీ ఇన్‌ఫ్రా తరఫున రాజగోపాల్ రూ.1.50 కోట్లు అందించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్‌రావు, నారాయణ విద్యాసంస్థలు తలో రూ.కోటి చొప్పున విరాళం ఇచ్చారు. తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ రూ.50 లక్షలు అందించారు.

# జూన్ 10న ఢిల్లీలో ఎన్డీయే పక్షాలు కీలక భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** దేశంలో ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లుగా పాలన అందిస్తోంది. ఈ సందర్భంగా.. కూటమి నేతలంతా దేశరాజధాని అయిన ఢిల్లీలో కీలకంగా సమావేశం కానున్నారు. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరగనున్న ఈ కీలక సమావేశానికి.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఎన్డీయే అధినేతలు సన్మానించనున్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా, పదవిలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సత్కరించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. 1952 నుండి 1964 వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన రికార్డును ఇది అధిగమించిందని ఈ సమావేశ నివేదిక పేర్కొంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని గౌరవిస్తూ ఒక ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. దీనిని ఇతర ముఖ్య ఎన్డీయే నాయకులు బలపరుస్తారు. గత 12




ఏళ్లలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను, అంతర్గత, అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కొన్న తీరును, అలాగే దేశ ఆర్థిక పురోగతిని ఈ తీర్మానం ప్రముఖంగా ప్రస్తావిస్తుంది. దీంతో పాటు.. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా నాయకులు చర్చించనున్నారు.



# స్వచ్ఛంద సెక్స్ వర్కర్‌గా మారడం నేరం కాదు..

## సుప్రీంకోర్టు సెన్సేషనల్ కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** దేశవ్యాప్తంగా యువతుల అక్రమ రవాణా , లైంగిక దోపిడీని పూర్తిగా అరికట్టేందుకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన, చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఈ అరాచకాలను అడ్డుకునేందుకు ప్రభుత్వాలు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవాలో స్పష్టం చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమగ్రమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు ఇవాళ హ్యూమన్ ట్రాఫికింగ్‌పై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ద్విసభ్య ధర్మాసనం విచారించింది.. దేశంలో మహిళల రక్షణ, మానవ హక్కుల పక్షణ దిశగా ఇచ్చిన తీర్పు ఓ మైలురాయిగా నిలిచిపోనుంది.కేసు విచారణ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం.. హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది క్షమించరాని నేరమని కామెంట్ చేసింది. ముఖ్యంగా మహిళలు, మైనర్లను అక్రమ రవాణా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వచ్ఛంద లైంగిక వృత్తి, బలవంతకు అక్రమ రవాణ మధ్య తేడాను స్పష్టంగా గుర్తించాలని కొని సూచనలు చేసింది. అయితే, స్వచ్ఛంద సెక్స్ వర్కర్‌గా మారడం నేరం కాదని, వారిని ఏవిధంగాను వేధించవద్దని తెలిపింది. వారిపై దాడులు చేయడం, క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని పేర్కొంది. కానీ, హ్యూమన్ ట్రాఫికింగ్‌తో లైంగికంగా దోపిడీ పాల్పడటం శిక్షార్హమని కోర్టు కామెంట్ చేసింది. దేశంలో ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని, రెస్క్యూ ఆపరేషన్‌లో మహిళలు, మైనర్ల ఫోటోలు, వీడియోలను మీడియాలో ప్రసారం చేయడాన్ని తీవ్ర నేరంగా పరిగణిస్తాం.. జాగ్రత్త అంటూ సుప్రీం ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది.

# మా పూర్వీకులు హిందువులే...ఎట్టకేలకు నిజం ఒప్పుకున్న పాకిస్తాన్ రక్షణ మంత్రి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** పాకిస్తాన్ రక్షణ మంత్రి , నిత్యం భారత్ అంటే విషాన్ని వెళ్లగక్కే ఖవాజా ఆసిఫ్ నుంచి సంచలన ప్రకటన వచ్చింది. పాకిస్తానీ పిల్లలు తప్పుడు చరిత్రను నేర్చుకుంటున్నారని, పాకిస్తాన్ ప్రజలు తమ నిజమైన మూలాలకు దూరమవుతున్నారని ఆసిఫ్ బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "పాకిస్తానీ ముస్లింలు మన హిందూ పూర్వీకుల్ని ద్వేషిస్తాము. పాకిస్తాన్‌లో సగం మంది ప్రజలు తమ పూర్వీకులు సౌదీ అరేబియా, ఇరాన్ నుంచి వచ్చారని తప్పుగా చెప్పుకుంటారు" అని అన్నారు. ఇదే కాకుండా పాకిస్తాన్ కొత్త తరం వారి సాంస్కృతిక గుర్తింపు నుంచి దూరం చేయడానికి ఈ మనస్తత్వాన్ని ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తున్నారని అన్నారు.పాకిస్తాన్‌లోని హిందూ పాలకుల చరిత్రను దాదాపుగా



తుడిచిపెట్టేశారని ఆసిఫ్ అన్నారు. చంద్రగుప్త మౌర్యుడు, అశోకుడు హిందువులే కాబట్టి మనం వారి చరిత్రను పుస్తకాల నుంచి తొలగించామని అన్నారు. వీరి చరిత్ర పాకిస్తాన్‌లోని పిల్లలకు తెలియదని చెప్పారు. తన పూర్వీకులు హిందువులు, అంతమాత్రాన నేను పాకిస్తానీ కాకుండా పోతారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో పాకిస్తాన్ ఎప్పుడూ ఇజ్రాయిల్‌ను గుర్తించదని అన్నారు. ట్రంప్ 'అబ్రహం ఒప్పందం'లో చేరాని పాక్‌పై ఒత్తిడి పెడుతున్న సమయంలో ఆసిఫ్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి.

# ప్రపంచం వ్యతిరేకించినా భారత్ మాత్రం ఇజ్రాయెల్‌తోనే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ భారత్‌పై మరోసారి తన అభిమానాన్ని, ప్రేమను చాటుకున్నారు. భారత్ గురించి గొప్పగా చెప్పారు. భారత్-ఇజ్రాయిల్ మధ్య బంధం చాలా గాఢమైందని ఆయన చెప్పుకొచ్చారు. వెస్ట్ బ్యాంక్‌లో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భారత్ అనే భారీ శక్తితో ఇజ్రాయిల్‌కు ఉన్న ప్రత్యేక సంబంధంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచంలో చాలా దేశాలతో మాకు సమస్యలు ఉన్నాయి, కానీ భారత్‌తో లేవు అని అన్నారు. భారత్‌లో ఇజ్రాయిల్‌కు చాలా క్రేజ్ ఉందని, విపరీతమైన మద్దతు ఉందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత్ నుంచి ఇజ్రాయిల్‌కు చాలా మంది ఫాలోవర్లు ఉన్నారని ఆయన అన్నారు.భారత్ గురించి నెతన్యాహూ గొప్పగా చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2018లో ఆయన తన భార్య సారాతో కలిసి న్యూఢిల్లీ వచ్చినప్పుడు, ఆ పర్యటనను "లవ్ ఫెస్టివల్"గా అభివర్ణించారు. భారతీయులకు ఇజ్రాయిల్ పట్ల అపారమైన గౌరవం ఉందని పేర్కొన్నారు. తాజాగా జరిగిన సమావేశంలో నెతన్యాహూ మాట్లాడుతూ, భారత్‌లో 140 కోట్ల జనాభా ఉందని, అక్కడ ఇజ్రాయిల్‌కు చాలా ఆదరణ ఉందని చెప్పారు. ప్రధాని మోడీ ఎంతో ఆప్యాయంగా మమ్మల్ని స్వాగించారని ఆయన సీబీఎస్ న్యూస్ "60 మినట్స్" కార్యక్రమంలో అన్నారు.




ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# సౌదీలో మరణశిక్ష.. రూ.34 కోట్ల క్షమాధనం చెల్లించి భారత్ తిరిగొచ్చిన కేరళ వ్యక్తి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 29:** ఇరవై ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లిన కేరళకు చెందిన వ్యక్తి అనుకోని చిక్కుల్లో పడ్డాడు. బాలుడి మరణానికి కారణమయ్యాడంటూ అక్కడి న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష విధించింది. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఆయనకు సహాయం చేయడంతో సుమారు రూ.34 కోట్ల మొత్తాన్ని క్షమాధనంగా చెల్లించి, కేరళకు చేరుకున్నాడు. సొంత దేశానికి చేరుకున్న అతను తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను చూడగానే భావోద్వేగానికి లోనయ్యాడు. కేరళలోని కోజికోడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్ 2006లో సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ ఒక దివ్యాంగ బాలుడికి కేర్‌టేకర్‌గా చేరాడు. ప్రమాదవశాత్తూ ఆ బాలుడు మృతి చెందడంతో రహీమ్‌పై సౌదీ అధికారులు కేసు నమోదు చేశారు. రహీమ్‌కు క్షమాభిక్ష పెట్టడానికి బాలుడి కుటుంబం నిరాకరించింది. దీంతో 2018లో కోర్టు అతనికి మరణశిక్షను విధించింది. అబ్దుల్ రహీమ్ ఈ శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆ దేశ చట్టాల ప్రకారం భారీ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. రహీమ్‌ను ఉరిశిక్ష నుంచి కాపాడటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఏకమయ్యారు. విరాళాల రూపంలో 15 మిలియన్ల సౌదీ రియాల్స్ సౌదీ కోర్టుకు చెల్లించారు. ఈ మొత్తం మన కరెన్సీలో సుమారు రూ.34 కోట్లు. క్షమాధనం చెల్లించడంతో సౌదీ కోర్టు అతనిని విడుదల చేసింది. అబ్దుల్ రహీమ్ బుధవారం రాత్రి సౌదీ నుంచి కేరళ చేరుకున్నాడు. గురువారం ఉదయం కరిపూర్ విమానాశ్రయంలో దిగి తన స్వగ్రామానికి వెళ్లాడు.





## తెల్లని కుచ్చు గౌనులో...
# అక్షరగౌడ అందాల ఆరబోత

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** ఉల్లి పొర లాంటి తెల్లటి కుచ్చుల గౌను ధరించిన అక్షర గౌడ అందాలు ఆరబోసింది.. ఆమె సెక్సీ హావభావంతో పోజు ఇస్తూ ఈ రోజు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో అభిమానులను ఫిదా చేస్తోంది.



# జాతి రత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా..
## టైట్ ఫిట్ డ్రెస్సులో అదిరిపోయే మెరుపులు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** జాతి రత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా సెక్సీ డ్రెస్సులో మెరిసిపోతున్న లేటెస్ట్ ఫోటోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఈ ట్రెడిషనల్ అండ్ స్టైలిష్ లుక్‌లో ఆమె పొడుగు కాళ్ల సుందరిలా ఎంతో అందంగా కనిపిస్తోంది. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారును కట్టిపడేస్తున్న ఈ పిక్స్, సోషల్ మీడియాలో ప్రస్తుతం విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్‌ను అలరిస్తున్నాయి.

## సెక్సీ డ్రెస్‌లో
# రకుల్ రచ్చ..
### మైండ్ బ్లాక్ చేస్తున్న క్రేజీ ఫోటోలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ క్లాసిక్ రెడ్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతూ అభిమానుల మైండ్ బ్లాక్ చేస్తోంది. గ్లామరస్, ట్రెండీ ఫోజులతో కూడిన ఆమె లేటెస్ట్ ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. తన పర్‌ఫెక్ట్ స్టైలిష్ లుక్స్‌తో రకుల్ మరోసారి నెట్టింట హాట్ టాపిక్‌గా మారి, కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతోంది.



# ఏపీలో 'పెద్ది' అదనపు షోలు..
## ప్రీమియర్ షో టికెట్ ధర ఎంతంటే?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న స్పోర్ట్స్




యాక్షన్ డ్రామా 'పెద్ది'. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చిత్ర బృందానికి, పంపిణీదారులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించుకోవడానికి అనుమతినిస్తూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ తాజా ఆదేశాల ప్రకారం జూన్ 4న సినిమా విడుదల కానుండగా, ఒకరోజు ముందే అంటే జూన్ 3వ తేదీ రాత్రి 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పెద్ది' స్పెషల్ ప్రీమియర్ షోలను ప్రదర్శించుకోవచ్చు.

ఈ ప్రత్యేక షోల కోసం టికెట్ ధరను జీఎస్టీతో కలిపి గరిష్ఠంగా రూ. 600గా ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల కొన్ని భారీ చిత్రాల ప్రీమియర్ షోలకు టికెట్ ధరలు వెయ్యి రూపాయలకు పైగా పలికిన తరుణంలో 'పెద్ది'కి రూ. 600 ధరను నిర్ణయించడంపై అభిమానులు, సామాన్య ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీ హైకోర్టులో అక్కినేని నాగచైతన్యకు ఊరట

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** టాలీవుడ్ యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కోర్టు మెట్లెక్కారు. తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగిస్తున్న డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై చర్యలు తెసుకోవాలని తన అనుమతి లేకుండా పేరు, ఫోటోలు మరియు వాయిస్‌ను దుర్వినియోగం చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో 'పర్సనాలిటీ రైట్స్' పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు నాగచైతన్యకు అనుకూలంగా కీలక ఆదేశాలు జారీ చేసింది.కొన్ని వెబ్‌సైట్‌లు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు తన పేరును, సినిమాలలోని సీన్స్ ను అసభ్యకరమైన రీతిలో వాడుతున్నాయని నాగచైతన్య తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనికి తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి సృష్టించిన అనధికారిక కంటెంట్, డీప్‌ఫేక్స్ మరియు తన పోలికలతో ఉన్న వస్తువులను ఆన్‌లైన్‌లో విక్రయిస్తూ తన ప్రతిష్టకు, పరువుకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సెలబ్రిటీ హోదాను అడ్డుపెట్టుకుని కొందరు చేస్తున్న వాణిజ్య ప్రకటనలు, పోస్టులు తన వ్యక్తిగత జీవితాన్ని సైతం ఇబ్బందుల్లోకి నెడుతున్నాయని పేర్కొన్నారు.





# అనసూయలో ఈ యాంగిల్ చూశారా..
## క్రేజీ ఫొటోలు నెట్టింట వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** బుల్లితెర గ్లామర్ క్వీన్ అనసూయ భరద్వాజ్ సోషల్ మీడియాలో షేర్ చేసిన క్రేజీ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇప్పటివరకు చూడని సరికొత్త డిఫరెంట్ యాంగిల్‌లో ఆమె ఇచ్చిన హాట్ పోజులు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

ట్రెండీ అవుట్‌ఫిట్‌లో అనసూయ పలికించిన నయా హావభావాలు, గ్లామర్ లుక్స్ నెటిజన్లకు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తూ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి.

# 21కేసులు.. 14ఏండ్లుగా పరారీ..
## మోస్ట్ వాంటెడ్ రౌడీ షీటర్‌ను... పట్టించిన గ్యాస్ కనెక్షన్..

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 29:** యూపీకి చెందిన విష్ణవ్ కిషన్ దాస్ పై 1999 నుంచి సల్తాన్ బజార్ పీఎస్ లో రౌడీ షీట్ నమోదైంది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు ఇతర జిల్లాల్లో అతడిపై 21 కేసులు ఉన్నాయి. 2010లో ఓ హత్య కేసులో అరెస్టైన అతను.. రెండేళ్లు జైలు జీవితం తరువాత బయటకు వచ్చాడు. 2012 మే నెలలో బెయిల్ పై విడుదలైన అతను అప్పటి నుంచి కోర్టు విచారణలకు హాజరుకాకుండా పరారీలో ఉన్నాడు. 2012 తరువాత విష్ణవ్ తన గుర్తింపును పూర్తిగా మార్చుకున్నాడు. ఆధార్ కార్డులో తన పేరును విష్ణవ్ కిషన్ దాస్ బదులు వైష్ణవ్ గణేశ్ మహారాజ్‌గా మార్పు చేసుకున్నాడు. మలక్ పేటలో నివాసం ఉంటూ ఎవరికీ అనుమానం రాకుండా పురోహిత్యం చేస్తున్నాడు. అయితే, నిందితుడి ఆచూకీకోసం పోలీసు బృందాలు నిరంతరం నిఘా పెట్టాయి.తాజాగా.. అతను వాడుతున్న పాత మొబైల్ నంబర్ ఆధారంగా కీలక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఆ మొబైల్ నెంబర్‌తో ఒక గ్యాస్ కనెక్షన్ ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు జాగ్రత్తపడి నవంబర్‌ను మార్చాడు. గ్యాస్ కనెక్షన్ రికార్డుల్లో అప్డేట్ చేసిన కొత్త నంబర్.. వైష్ణవ్ గణేశ్ మహారాజ్ అనే పేరు ఉండటాన్ని పోలీసులు గమనించి, విచారణ చేపట్టారు. గ్యాస్ కనెక్షన్ ఆధారంగా ఇంటి అడ్రస్ చేధించిన పోలీసులు మలక్ పేటలో అతని నివాసంలో విష్ణవ్ (వైష్ణవ్ గణేశ్ మహారాజ్)ను ఈనెల 27నఅరెస్టు చేశారు.



# ఎవడ్రా నువ్వు...దొంగతనానికి వచ్చి దర్జాగా వండుకుని తిని పోలీసులకే సవాలా...?

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 29:** సాధారణంగా దొంగలు ఎవరికీ దొరకకుండా గప్‌చుప్‌గా ఇంట్లోని సామాన్లు సర్దుకుని పారిపోతారు. కానీ ఇక్కడొక విచిత్రమైన దొంగ పడ్డాడు. కేవలం దొంగతనం చేయడమే కాకుండా.. యజమాని ఇంట్లో లేని సమయం చూసి దర్జాగా ఏసీ వేసుకున్నాడు, టీవీ చూశాడు, కిచెన్ లోని వస్తువులతో ప్రయోగాలు చేసి తిన్నాడు. అంతటితో ఆగకుండా గోడలపై అసభ్య పదజాలంతో పాటు "నన్ను పట్టుకుంటారా?" అంటూ పోలీసులకే ఓపెన్ ఛాలెంజ్ విసిరాడు. బాపట్లలో వెలుగులోకి వచ్చిన ఈ షాకింగ్ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం రైల్వే ఫ్లైఓవర్ పక్కనే ఉన్న ఒక అద్దె ఇంట్లో సయ్యద్ పాషా అనే వ్యక్తి నివసిస్తున్నారు. ఆయన ఒక ప్రైవేట్ స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్నారు. ఇటీవలే ఆయన తన కూతురుకు వివాహం జరిపించారు.వారం రోజుల క్రితం సయ్యద్ పాషా నర్సరావుపేటలో ఉంటున్న తన కూతురు ఇంటికి వెళ్లారు. ఈ ఏడాది బక్రీద్ పండుగను కూడా కూతురు ఇంటివద్దే అందరూ కలిసి జరుపుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. అయితే ఇంతలోనే స్కూల్ ప్రిన్సిపాల్ నుండి అత్యవసరంగా రావాలంటూ ఫోన్ రావడంతో.. పాషా తన కొడుకును తీసుకుని వెంటనే బాపట్ల వచ్చారు. ఇంటి వద్దకు చేరుకుని ముందు తలుపు నెట్టి చూడగా, లోపలి వైపు నుండి గడి వేసి ఉన్నట్లు గమనించారు. ఏదో తేడాగా ఉందని అనుమానం వచ్చి ఇంటి వెనుక వైపునకు వెళ్లి చూడగా అక్కడ తలుపు తెరిచి ఉంది. లోపలికి వెళ్లి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా మారిపోయి ఉంది. ఇంట్లో




దొంగలు పడ్డారని గ్రహించిన పాషా కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లోపల దొంగ చేసిన పనులను చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు.

ఆ వింత దొంగ రెండు బెడ్‌రూమ్‌లలోని వస్తువులన్నింటినీ ఇష్టమొచ్చినట్లు కింద పడేశాడు. హాల్, కిచెన్‌లలోని సామాన్లను అటు ఇటు విసిరేశాడు. బీరువా పగులగొట్టి అందులో ఉన్న కొంత నగదును కాజేశాడు. నగదు తీసుకున్న తర్వాత దొంగ చేసిన పనులే పోలీసులకు సైతం మైండ్ బ్లాక్ అయ్యేలా చేశాయి. హాల్లోని ఒక గోడపై అతను బొగ్గుతోనో, పెన్నుతోనో కొన్ని రాతలు రాశాడు. అందులో.. "ఒక దొంగ ఉన్నాడు.. వాడి పేరు రజ్ రామ్.. మీరు నన్ను పట్టుకుంటారా?" అంటూ రాసి సవాల్ విసిరాడు. వీటితో పాటు అత్యంత అసభ్య పదజాలంతో మరికొన్ని వ్యాఖ్యలు కూడా గోడపై రాసి పెట్టాడు. సయ్యద్ పాషా ఎన్‌సీసీలో ఉన్నప్పుడు తీసుకున్న ఒక పాత ఫోటోపై పిచ్చి గీతలు గీశాడు. ఇంట్లోని టెడ్డీ బేర్ బొమ్మపై కూడా రజ్ రామ్ అని తన పేరుగా చెప్పుకుంటున్న పేరును రాశాడు.

# బాక్సాఫీస్ వసూళ్లపై రామ్ చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 29:** సినిమా రంగంలో బాక్సాఫీస్ నెంబర్లు ముఖ్యమేనని, కానీ చిత్ర విజయానికి అవొక్కటే కొలమానం కాదని ప్రముఖ సినీ నటుడు రామ్ చరణ్ అన్నారు. జూన్ 4వ తేదీన ఆయన ప్రధానపాత్రలో నటించిన 'పెద్ది' చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. సినిమాల బాక్సాఫీస్ వసూళ్ళ గురించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నటులకు సినిమా కలెక్షన్లు ముఖ్యమేనన్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ వసూళ్లు బాగుంటే ఆ తర్వాత




సినిమాలను కూడా అవి నిర్ణయిస్తాయని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. ఈ నెంబర్లు బాగుంటేనే భవిష్యత్తులో రాబోయే చిత్రాల్లో మరిన్ని ప్రయోగాలు చేయడానికి అవకాశం వస్తుందని అన్నారు. ఇలాంటి వాటికి రికార్డులు, కలెక్షన్లు ముఖ్యమేనని, కానీ చిత్రం విజయాన్ని ఆ ఒక్క దానితో నిర్ణయించలేమని అన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రంలో జగపతిబాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు కీలక పాత్రల్లో నటించారు. ఇక ఈ చిత్రం ప్రీ బుకింగ్స్ హాట్ కేకుల్లా జరుగుతున్నాయి. జూన్ 3వ తేదీ రాత్రి 8 గంటలకు స్పెషల్ ప్రీమియర్ షోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది. ఈ షో టిక్కెట్ ధరను రూ.600గా నిర్ణయించారు. సినిమా విడుదలయ్యే 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ప్రస్తుతమున్న టిక్కెట్ ధరలపై సింగిల్ స్క్రీన్‌లలో రూ.100చొప్పున, మల్టీప్లెక్స్‌లలో రూ.125 చొప్పున పెంచుకునేందుకు అనుమతించింది.